కోవిడ్-19 వాక్సిన్

# వాస్తవాలు తెలుసుకోండి.

దీని గురించి తెలుసుకోండి ఒమిక్రాన్

## కోవిడ్-19 రకాలు: మీరు తెలుసుకోవలసింది ఏమిటి

వైరస్‌లు ఎల్లప్పుడూ మార్పు చెందుతూ ఉంటాయి. ఒక పెద్ద మార్పు సంభవించినప్పుడు శాస్త్రవేత్తలు దాన్ని కొత్త రకం అంటారు. కొన్ని రకాలు తక్కువ హానికరమైనవి, అదే మరికొన్ని ప్రమాదకరమైనవి.



చాలా సులభంగా అంటుకునే మరియు ఇతరులకు వ్యాపించే లేదా ఎక్కువ తీవ్రమైన లక్షణాలను కలిగించే రకాలను గురించి శాస్త్రవేత్తలు ఆందోళన చెందుతున్నారు.



పెద్దలు, కిశోర వయస్కులు మరియు పిల్లలతో సహా అన్ని వయస్సుల ప్రజలలో చాలా మంది కోవిడ్-19 రకాలతో అనారోగ్యం పొందుతున్నారు.

## వ్యాక్సిన్లు కోవిడ్-19 రకాలకు వ్యతిరేకంగా రక్షిస్తాయి

మిమ్మల్ని మీరు, మీ కుటుంబాన్ని మరియు మీ సముదాయాన్ని వివిధ రకాల నుండి రక్షించుకోవడానికి అత్యుత్తమ మార్గం కోవిడ్-19 వాక్సిన్లు ఎప్పటికప్పుడు వేయించుకోవడమే. వాక్సిన్లు:

- **సురక్షితం:** ఈ వాక్సిన్, వివిధ జాతులు, తెగలు మరియు వయస్సులవారితో సహా లక్షలాది మందిలో సురక్షితమైనదని రుజువు చేయబడింది. వాక్సిన్ నుండి కంటే కోవిడ్-19 నుండి మీరు తీవ్రమైన సమస్యలను పొందే అవకాశం చాలా ఎక్కువ ఉంటుంది.
- **ప్రభావవంతం** కోవిడ్-19 రకాలు సోకకుండా వాక్సిన్ మిమ్మల్ని రక్షిస్తుంది. మీరు అనారోగ్యం పొందితే మీరు తీవ్రమైన అనారోగ్యం పాలుకాకుండా మరియు మరణించకుండా కూడా వాక్సిన్ నివారిస్తుంది.
- **ఉచితం:** మీ వలస స్థితి లేదా మీకు గుర్తింపు కార్డు లేదా వైద్య బీమా ఉందా అనేదానితో సంబంధం లేకుండా వాక్సిన్లు ప్రతి ఒక్కరికీ ఉచితం.



మీరు ఎప్పటికప్పుడు వ్యాక్సిన్ తీసుకోకపోతే, మీకు కోవిడ్-19 వచ్చే, ప్రమాదకరంగా అనారోగ్యం పాలయ్యే లేదా మరణించే మరియు దాన్ని ఇతరులకు వ్యాపింపజేసే అవకాశం చాలా ఎక్కువ ఉంటుంది.

NRC-RIM
National Resource Center for Refugees, Immigrants, and Migrants

# వాక్సిన్ వేయించుకోవడం ద్వారా మీరు ప్రమాదకరమైన రకాలను ఆపవచ్చు

మన సంఘం మొత్తం వ్యాక్సిన్స్ వేయించుకోవటం వలన ప్రమాదకరమైన వైరస్ రకాలు వృద్ధి కాకుండా నివారించడానికి మార్గము.

మిమ్మల్ని మీరు, మీ కుటుంబాన్ని మరియు మీ సముదాయాన్ని వివిధ రకాల నుండి రక్షించుకోవడానికి అత్యుత్తమ మార్గం కోవిడ్-19 వాక్సిన్లు ఎప్పటికప్పుడు వేయించుకోవడమే.

2
వారాలు

వ్యాక్సిన్లు అందించే పూర్తి రక్షణ పొందడానికి మీ చివరి మోతాదు తర్వాత రెండు వారాలు పడుతుంది.

## కోవిడ్-19 రకాల నుండి మిమ్మల్ని మీరు మరియు మీ సముదాయాన్ని కాపాడండి.

కోవిడ్-19 కొన్ని రకాలు చాలా సులభంగా అంటుకుంటాయి మరియు ఇతరులకు వ్యాపిస్తాయి. వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా మిమ్మల్ని మీరు మరియు మీ సముదాయాన్ని కాపాడండి.

- మాస్క్ ధరించటం.
- సామాజిక దూరం పాటించడం
- చాలా మంది ఉన్న గుంపులకు దూరంగా ఉండటం
- ఎక్కువగా తాకే ప్రదేశాలను రోగక్రిమిరహితం చేయడం.
- తరచూ చేతులు కడుక్కోవడం.



వాక్సిన్ వేయించుకోవడం ద్వారా మీరు ప్రమాదకరమైన రకాలను ఆపవచ్చు.

**కోవిడ్-19 ను ఆపడంలో సహాయపడండి.**

NRC-RIM
National Resource Center for Refugees, Immigrants, and Migrants

మరింత సమాచారం కోసం: cdc.gov/coronavirus